## దక్షిణ కొరియాపై కిమ్ సోదరి మాటల దాడి..

న్యూఢిల్లీ,ఆగస్టు,20:
ఉత్తర కొరియా మరోసారి తన దూకుడును ప్రదర్శించింది. ఒకవైపు మాటలతో కవ్విస్తూనే,మరో వైపు క్షిపణులతోభయపెట్టే ప్రయత్నం చేసిం ది. అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అల్చీ ఫ్రీడమ్ షీల్డ్' సైనిక విన్యాసాల తీవ్రతను తగ్గించడంపై ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ సోదరి కిమ్‌యో జోంగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశా రు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకస్మిక ఆదేశాలతో ఈ వి న్యాసాల స్థాయిని తగ్గించారని, ఇది దక్షిణ కొరియాను తీవ్ర ఇరకాటం లోకి నెట్టిందని ఆమె ఎద్దేవా చేశారు.

RNI NO.APTEL/2006/18110

ప్రతి అక్షరం... ప్రజల పక్షం....

# ప్రజాగళం

తెలుగు దినపత్రిక

## 4 నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి రవికుమార్..

ముజఫర్‌నగర్,ఆగస్టు,20:
ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ దివాకర్ విచారిస్తున్న దాదాపు 100 హత్య కేసులను జిల్లా, సెషన్స్ జడ్జి వీరేంద్ర కుమార్ సింగ్ కోర్టుకు బదిలీ చేశారు. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే 10 వేర్వేరు కేసుల్లో ఏకంగా 22 మంది నిందితులకు ఉరిశిక్ష (మర ణశిక్ష) విధిస్తూ ఆయన సంచలన తీర్పులు ఇవ్వడమే ఈ భారీ కేటా యింపుల బదిలీకి ప్రధాన కారణమైంది. ఆయన ఉరిశిక్షలు విధించే అవకాశం ఉందన్న భయాందోళనలు న్యాయ వాదులు, వాది ప్రతివాదుల్లో వ్యక్తమయ్యాయని జిల్లా బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ ప్రమోద్ త్యాగి తెలిపారు.

నిజామాబాద్ | సంపుటి : 20 | సంచిక : 275 | పబ్లిషర్ : కొక్కురవికుమార్ | శుక్రవారం 21 - 8 - 2026 | పేజీలు : 4 | వెల : రూ. 1 - 00

# జేఎన్టీయూ స్పాట్ అడ్మిషన్ల సందడి..

***ఈఏపీసెట్ తర్వాత జేఎన్టీయూలో స్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ***
***హాట్ కేకుల్లా వేగంగా భర్తీ అవుతున్న ఇంజనీరింగ్ సీట్లు***
***జేఎన్టీయూ హైదరాబాద్, సుల్తాన్‌పూర్ కాలేజీల్లో సీట్లన్నీ పూర్తి***
***ర్యాంకు, రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు***



హైదరాబాద్,ఆగస్టు,20:
ఈఏపీసెట్ మూడో విడత కౌన్సెలింగ్ ముగిసిన నేపథ్యంలో, జేఎన్టీయూ పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న సీట్ల భ ర్తీకిస్పాట్ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. విద్యార్థుల నుంచి భారీ స్పందన లభిస్తుండటంతో ఈసీట్లు వేగంగా భర్తీ అవుతున్నాయి. బుధవా రంహైదరాబాద్‌లోని యూనివర్సిటీ అడ్మిషన్ల కార్యాలయంలో నిర్వహి ంచిన కౌన్సెలింగ్‌కు సుమారు 200 మంది విద్యార్థులు తమ తల్లిదండ్రు లతో కలిసిహాజరయ్యారు. దీంతో క్యాంపస్ ప్రాంగణమంతా విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో సందడిగా మారింది. కౌన్సెలింగ్ ప్రారంభమైన కొద్దిసేపటికే జేఎన్టీయూ హైదరాబాద్‌లోని 26 సీట్లు, సుల్తాన్‌పూర్‌లోని 8 సీట్లు పూర్తిగా భర్తీ అయ్యాయి. ఇక జగిత్యాల కళాశాలలోని రెండు సీట్లలో ఒకటి భర్తీ అయింది. సీట్లు శరవేగంగా భర్తీ అవుతున్నాయని అడ్మిషన్ల డైరెక్టర్ బాలునాయక్ వెల్లడించారు.
ఈ ప్రక్రియలోభాగంగా మంథని, సిరిసిల్ల, పాలేరు కళాశాలలకు స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించ నున్నారు. వనపర్తి, కోస్గి, మహబూబాబాద్ కళాశాలలకు అడ్మిషన్ల ప్రక్రియ ఉంటుంది.
ఈ కౌన్సెలింగ్ మొత్తం హైదరాబాద్ క్యాంపస్‌లోనే జరుగుతుందని అధికారులు తెలిపారు. సీట్లకేటాయింపును ఈఏపీసెట్ ర్యాంకు, రిజర్వే షన్ కేటగిరీ మరియు ఇంటర్మీడియట్ మార్కుల మెరిట్ ఆధారంగా చేపడుతున్నారు. ఉదయం10గంటల తర్వాత వచ్చిన అభ్యర్థులకు 'ముందు వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యత' ప్రాతిపదికన అవకాశం కల్పిస్తారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, అవసరమైన ఫీజుతో కౌన్సెలిం గ్‌కు హాజరుకావాలని అధికారులు సూచించారు.

# మోదీ, అమిత్ షాల రాజకీయ అధ్యాయం ముగిసింది

- ఎన్డీయేలో బీజేపీ ఆధిపత్యం క్షీణించింది
- మోదీ, అమిత్ షా రాజకీయ ఆధిపత్యం తగ్గింది: రాహుల్ వ్యాఖ్య

కాంగ్రెస్, ఇండియా కూటమి వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది: రాహుల్



న్యూఢిల్లీ,ఆగస్టు,20:
లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలపై మరోసారి విమర్శలు గుప్పించారు. ఎన్డీయేలో బీజేపీ రాజకీయ ఆధిపత్యం క్షీణించిందని... మోదీ, అమిత్ షా రాజకీయ ప్రయాణం ముగిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో బీజేపీకి స్వతంత్రంగా మెజారిటీ లేకపోవడం వల్ల ఆ పార్టీ రాజకీయ శక్తి, పట్టు పూర్తిగా తగ్గిపోయాయని ఆయన విమర్శించారు. గతంలో చూపిన రాజకీయ ఆధిపత్యాన్ని మోదీ, అమిత్ షా జోడీ ఇప్పుడు కో ల్పోయిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ, 'ఇండియా' కూటమి మరింత వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోందని వెల్లడించారు. కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు ప్రజల సమస్యలపై పోరా టాన్ని మరింత తీవ్రతరం చేయాలని, రాబోయే సవాళ్లను ఎదుర్కొ నేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

# చవక డ్రోన్లతో భయానక యుద్ధాలు..

## ఇది ఆమోదయోగ్యం కాదు: ఐరాస



**చవకైన డ్రోన్లతో యుద్ధ స్వరూపం భయానకంగా మారుతోందని ఐరాస ఆందోళన**
**సాధారణ పౌరులు, సహాయక సిబ్బందిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యం చేసుకుంటున్నారని వెల్లడి**

న్యూఢిల్లీ,ఆగస్టు,20:
చవకగా లభించే ఆయుధ డ్రోన్లు ఆధునిక యుద్ధ స్వరూపాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయని, ఇది ఒక భయానక వాస్తవానికి (డిస్టోపియన్ రియాలిటీ) దారితీస్తోందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేసింది. ఈ డ్రోన్ల వల్ల సుదూర ప్రాంతాల నుంచి సాధారణ పౌరులు, మానవతా వాద సిబ్బందిని ఉద్దేశపూర్వకంగా లక్ష్యంగా చేసుకునే ప్రమాదం పెరిగి పోయిందని ఐరాస సహాయ విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్ హెచ్చరించారు. ప్రపంచ మానవతా దినోత్సవం సందర్భంగా ఉక్రెయిన్ నుంచి ఆయన మాట్లాడారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ యుద్ధాల పరిధిని విస్తరింపజేస్తూ, దాడులకు పాల్పడేవారిలో జవాబుదారీతనాన్ని బలహీనపరుస్తోందని అన్నారు. దాడుల్లో ఇప్పటివరకు దాదాపు 1,000 మంది సహాయక సిబ్బంది మరణించడం లేదా గాయపడటం జరిగిందని, ఈ హింసను తాము ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించబోమని స్పష్టం చే శారు. ఇటీవల దక్షిణ ఉక్రెయిన్‌లోని ఖేర్సన్‌లో పర్యటించిన ఫ్లెచర్, అక్కడి పరిస్థితిని వివరించారు. సాధారణ పౌరులపై డ్రోన్ దాడులకు ఖేర్సన్ కేంద్రంగా మారిందన్నారు.
ఉక్రెయిన్, సోమాలియా, సూడాన్, గాజా,లెబనాన్ వంటి దేశాల్లో ఈ భయానక భవిష్యత్తు ఇప్పటికే రోజువారీ వాస్తవంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. ఖేర్సన్‌లోని ఒక ఆసుపత్రిపై కేవలం 300 డాలర్ల వి లువైన డ్రోన్‌తో దాడి చేసి తీవ్ర నష్టం కలిగించారని, ఇది చవకైన ఆ యుధాల లభ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. అక్కడఆసుపత్రి వార్డులను రక్షణ కోసం భూగర్భంలోకి తరలిస్తున్నారని తెలిపారు. దాడులు చేసే వారికిశిక్ష పడదనే ధీమా పెరిగిపోతోందని, దాడి చేసే ముందు డ్రోన్ ఆపరేటర్లు తమ లక్ష్యాలను స్పష్టంగా చూసే అవకాశం ఉంటుందని ఫ్లెచర్ వివరించారు. "మార్కెట్‌లో కూరగాయలు అమ్ముకునే వ్యక్తినిలేదా ఆహారంపంపిణీ చేసేసహాయక కార్యకర్తను చంపే ముందు,వారు డ్రోన్‌తో స్పష్టంగా చూసి దాడి చేస్తున్నారు" అని ఆయన అన్నారు.

# అమెరికాది 'ఆర్థిక ఉగ్రవాదం'



***ట్రంప్ హెచ్చరికలపై ఇరాన్ ఘాటు స్పందన***
***సొంత దేశం సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే ట్రంప్ ప్రయత్నమని ఆరోపణ***
***అమెరికా అప్పు 40 ట్రిలియన్ డాలర్లకు చేరిందన్న ఇరాన్ విదేశాంగ మంత్రి***
***ఈ విధానాలు అమెరికా ఓటమికే దారితీస్తాయని వ్యాఖ్య***

న్యూఢిల్లీ,ఆగస్టు,20:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన ఆర్థిక హెచ్చరికలపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. అమెరికా చర్యలను ఆర్థిక ఉగ్రవాదంగా అభివర్ణించిన ఇరాన్, ఇవి ఆదేశ పతనానికే దారితీస్తాయని హెచ్చరిం చింది. ఇరాన్‌పై ట్రంప్ ప్రకటించిన ఆర్థిక యుద్ధాన్ని ఆ దేశ విదేశాంగ శాఖతీవ్రంగా ఖండించింది. అమెరికా ఎదుర్కొంటున్న అంతర్గత సమ స్యల నుంచి ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఆ దేశ ప్రభుత్వం ఇటు వంటి చర్యలకు పాల్పడుతోందని ఇరాన్ అధికారులు ఆరోపించారు. భారీగాపెరిగిన అప్పులు, వడ్డీల భారం వంటి సంక్షోభాల నుంచి గట్టెక్కే ందుకే ట్రంప్ ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారని వారు విమర్శించారు. ఈ పరిణామాలపై ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా స్పందించారు. అమెరికా సాగిస్తున్న 'ఆ ర్థిక ఉగ్రవాదం' ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, వివిధ దేశాల సార్వభౌమా ధికారానికి పెను ముప్పుగా పరిణమించిందని పేర్కొన్నారు.
అమెరికా అప్పులు సుమారు 40 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయని గుర్తు చేస్తూ, ట్రంప్ అనుసరిస్తున్న విధానాలు ఆ దేశ రుణభారాన్ని మరింత పెంచుతాయని విమర్శించారు. ఇరాన్‌కు సహకరించే దేశాలు తీవ్ర ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని ట్రంప్ ఇటీవల హెచ్చరించారు. ఇరాన్‌ను ఒంటరిని చేసి ఓడించేందుకు మిత్రదేశాలన్నీ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. అలాగే, ఇరాన్ ఎప్పటికీ అ ణు ఆయుధాలను సమకూర్చుకోకూడదని స్పష్టం చేశారు.
అయితే,ఇటువంటి విఫల విధానాల వల్ల అమెరికాకు మరిన్ని పరాజ యాలు తప్పవని ఇరాన్ దీటుగా సమాధానమిచ్చింది.

# ఢిల్లీలో పాక్ హైకమిషన్ బయట బుల్డోజర్..?

## ఢిల్లీలో పాక్ హైకమిషన్ బయట కూల్చివేతలు

న్యూఢిల్లీ,ఆగస్టు,20:
దేశ రాజధాని ఢిల్లీలోని పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల అధికారులు గురువారం కూల్చివేతలు చేపట్టారు. హైకమిషన్‌కు అనుమతించిన హద్దులు దాటి కొన్ని నిర్మాణాలు, బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు గుర్తించడ ంతో ఈ చర్యలు తీసుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. పాకిస్థాన్ హైకమిషన్ వెలుపల ఉన్న రోడ్డుపై ఏర్పాటు చేసిన కొన్ని నిర్మాణాలను అధికారులు బుల్డోజర్‌తో తొలగించారు. హైకమిషన్ వీసా విభాగం వద్ద క్యూలను క్రమబద్ధీకరించేందుకు ఏర్పాటు చేసిన నిర్మాణాలు కూడా ఇందులో ఉన్నాయి. కూల్చివేతల తర్వాత అక్కడ శిథిలాలు క నిపించాయి. విరిగిన ఇనుప కంచెలు, గేట్లు, రేకులు, ఇటుకలు, కాంక్రీట్ ముక్కలు, ప్లాస్టర్ శిథిలాలు రోడ్డుపై పడ్డాయి. వీసా దరఖాస్తుల కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లు మాత్రం కనిపించాయి. అక్కడ 'విండో–1', 'పాకిస్థానీ పాస్‌పోర్ట్ ఓన్లీ', 'విండో–5 / కలెక్షన్ ఆఫ్ వీసా అప్లికేషన్స్' అనే సూచికలు ఉన్నాయి. హైకమిషన్ ప్రధాన ప్రవేశ ద్వారం, దాని చుట్టూ ఉన్న గోడలు, గుమ్మట ఆకార నిర్మాణాలు, పాకిస్థాన్ చిహ్నంతో ఉన్న పెద్ద ఇనుప గేట్లు యథాతథంగా ఉన్నాయి.



# వరుస నష్టాలకు బ్రేక్..!

## భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్

**628.04 పాయింట్లు లాభపడిన సెన్సెక్స్**
**153.55 పాయింట్లు పెరిగిన నిఫ్టీ**
**రియల్టీ, ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ షేర్లకు కొనుగోళ్ల మద్దతు**
**వరుస నష్టాల నేపథ్యంలో కనిష్ఠాల వద్ద కొనుగోళ్లు**



ముంబయి,ఆగస్టు,20:
వరుస నష్టాలతో సాగిన దేశీయ స్టాక్ మార్కెట్లకు ఎట్టకేలకు ఊరట లభించింది. రియల్టీ,ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ షేర్లలో కొనుగోళ్లతో గు రువారం సెన్సెక్స్,నిఫ్టీ లాభాల్లో ముగిశాయి. సెన్సెక్స్ 628.04 పాయిం ట్లు లాభపడి 77,537.72 వద్ద ముగిసింది. నిఫ్టీ 153.55 పాయింట్లు పెరిగి 24,231.85 వద్ద స్థిరపడింది. నిఫ్టీలో ఎటర్నల్, కోటక్ మహీంద్రా బ్యాంక్,బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. రంగాల వారీగా చూస్తే రియల్టీ సూచీ దాదాపు 2శాతం పెరిగింది. ప్రైవేట్ బ్యాంకింగ్, ఐటీ షేర్లలోనూ కొనుగోళ్ల మద్దతు కనిపించింది. ఇటీవలి మార్కెట్ పతనంతో తక్కువ స్థాయికి చేరినషేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు దిగడం తో మార్కెట్ సెంటిమెంట్ మెరుగుపడిందని నిపుణులు తెలిపారు. రా నున్న సెషన్‌లో నిఫ్టీకి 24,100–24,000 స్థాయి కీలక మద్దతుగా ఉ ంటుందని నిపుణులు అంచనా వేశారు. 24,300, 24,575వద్ద నిరో ధాలు ఎదురుకావచ్చని పేర్కొన్నారు. 24,000 స్థాయిని నిలబెట్టు కు ంటే కోలుకునే అవకాశాలు కొనసాగుతాయని, దాని కిందకు పడి పోతే మళ్లీ అమ్మకాల ఒత్తిడి పెరగొచ్చని సూచించారు.

# 4 నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి రవికుమార్..



ముజఫర్‌నగర్,ఆగస్టు,20:
ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి రవికుమార్ దివాకర్ విచారిస్తున్న దాదాపు 100 హత్య కేసులను జిల్లా, సెషన్స్ జడ్జి వీరేంద్ర కుమార్ సింగ్ కోర్టుకు బదిలీ చేశారు. కేవలం నాలుగు నెలల వ్యవధిలోనే 10 వేర్వేరు కేసుల్లో ఏకంగా 22 మంది నిందితులకు ఉరిశిక్ష (మర ణశిక్ష) విధిస్తూ ఆయన సంచలన తీర్పులు ఇవ్వడమే ఈ భారీ కేటా యింపుల బదిలీకి ప్రధాన కారణమైంది. మరణశిక్ష లేదా యావజ్జీవ కారాగార శిక్ష పడే అవకాశం ఉన్న కేసులు జడ్జి రవికుమార్ దివాకర్ వద్దకు వస్తే, ఆయన ఉరిశిక్షలు విధించే అవకాశం ఉందన్న భయాందోళనలు న్యాయ వాదులు, వాది ప్రతివాదుల్లో వ్యక్తమయ్యాయని జిల్లా బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ ప్రమోద్ త్యాగి తెలిపారు. ఈ ఆందోళనల నేపథ్యంలోనే 100కు పైగా హత్య కేసులను వేరే కోర్టుకు బదిలీ చేసినట్లు ప్రభుత్వ న్యాయవాది వెల్లడించారు.

## దక్షిణ కొరియాపై కిమ్ సోదరి మాటల దాడి..

# అదే సమయంలో క్షిపణుల వర్షం

***అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాల కుదింపుపై కిమ్ యో జోంగ్ తీవ్ర వ్యాఖ్యలు***



న్యూఢిల్లీ,ఆగస్టు,20:
ఉత్తర కొరియా మరోసారి తన దూకుడును ప్రదర్శించింది. ఒకవైపు మాటలతో కవ్విస్తూనే,మరోవైపు క్షిపణులతోభయపెట్టే ప్రయత్నం చేసిం ది. అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'అల్చీ ఫ్రీడమ్ షీల్డ్' సైనిక విన్యాసాల తీవ్రతను తగ్గించడంపై ఉత్తర కొరియా అధినేత కిమ్‌జోంగ్ ఉన్ సోదరి కిమ్‌యో జోంగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశా రు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకస్మిక ఆదేశాలతో ఈ వి న్యాసాల స్థాయిని తగ్గించారని, ఇది దక్షిణ కొరియాను తీవ్ర ఇరకాటం లోకి నెట్టిందని ఆమె ఎద్దేవా చేశారు.
యోన్‌హాప్ న్యూస్ ఏజెన్సీ కథనం ప్రకారం, గురువారం కిమ్ యో జోంగ్ ఒక ప్రకటన విడుదల చేశారు. "అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా విన్యాసాల స్థాయిని తగ్గించాలని ఆదేశించారు.
దీంతో,సియోల్ తాము ఎంతో ఇష్టపడే 'యుద్ధ క్రీడలను' రద్దు చేసుకో వాల్సినదీనస్థితిలోపడింది" అని ఆమెవ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.
ఈపరిణా మందక్షిణ కొరియాకు పెద్ద అవమానమని, అమెరికా–దక్షిణ కొరియాసైనిక విన్యాసాల చరిత్రలో ఇంతకుముందెన్నడూ జరగని 'తొలి సమస్య'ఇదేనని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా,దక్షిణ కొరియా అధ్యక్షుడు లీజే మ్యూంగ్ వ్యాఖ్యలను ఆమె తప్పుబట్టారు.

# సంపాదకీయం

## అమెరికా అసలు లక్ష్యం చమురు నిక్షేపాలు..!

లాటిన్ అమెరికాలోని వెనిజులా ప్రస్తుతం ఒక విచిత్ర పరిస్థితిలో ఉంది. కారకాస్‌పై దాడి చేసిన అమెరికా నిద్రలో ఉన్న అధ్యక్షుడు మదురో, ఆయన సతీమణి సిసిలీ ఫ్లోర్స్‌ను కిడ్నాప్ చేసి తీసుకుపోయింది. నార్కో టెర్రరిస్టు అని అభియోగం మోపి న్యూయార్క్ కోర్టులో ప్రవేశపె ట్టింది. తాను వెనిజులా అధ్యక్షుడినని, ఎలాంటి నేరం చేయలేదని మదు రో కోర్టులో చెప్పాడు. తదుపరి ఏం జరుగుతుందో తెలియదు. తామే వెనిజులాను నడిపిస్తామని ట్రంప్ ప్రకటించాడు. ఏ న్యాయశా స్త్రంలో నూ ఒక దేశాన్ని మరో దేశం నడిపించటం గురించి మనకు కనపడదు. ఉపాధ్యక్షురాలిగా ఉన్న డెల్సీ రోడ్రిగజ్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. తమకు సహకరించకపోతే మదురో కంటే ఎక్కువగా అనుభవించాల్సి వస్తుందని ట్రంప్ ఆమెను బెదిరించాడు. ఆర్థిక, రాజకీయ "సంస్కరణ లు" చేపట్టాలని, అందుకు వెనిజులా పూర్తిగా సహకరిస్తుందంటూ విదేశాంగ మంత్రి మార్కో రూబియోను ట్రంప్ ఆదేశించాడు. ఒక పెద్ద బృందం అక్కడికి వెళ్లనుందని సలహాదారు స్టీఫెన్ మిలర్ చెప్పాడు. దీనంతటిఅసలు ఉద్దేశం వెనిజులా లోని చమురు నిక్షేపాలను ఆక్రమిం చుకోవడం. అమెరికా చర్యను ఐరాస ఖండించింది. ప్రపంచ ప్రజాస్వా మ్యానికి మాతృమూర్తి వంటిది భారత్ అనిచెబుతున్న ప్రధాని నరేంద్ర మోడీఈ దుర్మార్గాన్ని ఖండించకుండా మౌన ముద్ర దాల్చారు. తాను భారత్‌పట్లసంతోషంగా లేననిట్రంప్ ప్రకటించాడు. అతగాడిని "సంతుష్టీ కరించేందుకే" మౌన దౌత్యమా! మొత్తానికి మోడీ అమెరికా పట్ల వ్యవహరిస్తున్న తీరు అలీన విదేశాంగ విధానానికి పూర్తి వ్యతిరేకమైనది. మదురోను ఎలా పట్టుకున్నారు, అందుకు అనుసరించిన పద్ధతేమిటి అనేఅంశాలు ఇంకా వెల్లడి కావాల్సి ఉంది. కొన్ని నెలల పాటు మదురో నివశించే భవనం లాంటిదే ఒకటి ఏర్పాటు చేసి రెక్కీ నిర్వహించారని, మదురో సిబ్బందిని ప్రలోభపెట్టి వివరాలు తెలు సుకున్నట్లు చెబుతున్నారు. అపహరణ సమయ ంలో జరిగిన ప్రతిఘటనలో 80 మంది మరణిం చారని, వారిలో 32 మంది క్యూబన్లు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. ప్రస్తుతం అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డెల్సీ రోడ్రిగజ్, ఆమె సోదరుడు జార్జి ఇద్దరూ వామపక్ష గెరిల్లా కుటుంబం నుంచి వచ్చిన వారే. మదురో పాలకుడైతే జార్జి విధానాల రూపకల్పనలో భాగస్వామిగా ఉన్నాడు. వారి తండ్రి జార్జి ఆంటోనియో రోడ్రిగజ్ 1970వ దశకంలో వెనిజులా నిరంకుశత్వాన్ని వ్యతిరేకిం చిన గెరిల్లా పోరాట యోధుడు. అతన్ని పట్టుకొని పోలీసులు కస్టడీలో చంపివేశారు. డెల్సీ అమెరికా విదేశాంగ మంత్రితో సంబంధాలు కలిగి ఉన్నారనే వార్తలు వచ్చాయి. ఇవి ఛావెజ్ అభిమానుల్లో అనుమానాలు రేకెత్తించటానికి ఎత్తుగడగా వ్యాపింపచేసినవి కూడా కావచ్చు. చరిత్రను చూస్తే ప్రజాస్వామ్యం, మానవ హక్కుల గురించి ప్రపంచానికి నిత్యం నీతి సూత్రాలను బోధించే అమెరికా అడుగడుగునా వాటిని ఉల్లంఘించిన ఉదంతాలు కోకొల్లలు. అది సమర్ధించని నియంతలు లే రు, మారణకాండ లేదు. తమ దారికి రాని వారిని ఏం చేస్తామో ఇది ప్రారంభం మాత్రమే అని మదురో అపహరణ తరువాత ట్రంప్ చెప్పాడంటే రానున్న రోజుల్లో ఇంకా ఎన్ని చూడాల్సి వస్తుందో, ప్రపంచా నికి ఎలాంటి ముప్పురానుందో! రెండో ప్రపంచ యుద్ధానికి ముందు జర్మన్ హిట్లర్ యూదుల మారణకాండకు పాల్పడినా, అనేక దేశాలను ఆక్రమించుకోవటం ప్రారంభించినా "ప్రజాస్వామిక ముసుగు" వేసుకు న్న దేశాలేవీ అడ్డుకోలేదు, అమెరికా ఆయుధాలు కూడా అందించింది. సోవియట్ కమ్యూనిస్టుల మీదకు వెళ్లినపుడు సోషలిస్టు వ్యవస్థను అంతం చేస్తాడని కమ్యూనిస్టు వ్యతిరేకులందరూ ఆనందించారు. ఉక్కు మనిషి స్టాలిన్ నాయకత్వంలో ప్రతిఘటించి చుక్కలు చూపించిన తరువాత హిట్లర్ ఆత్మహత్య చేసుకొని దిక్కులేని చావు చచ్చాడు. ఇప్పుడు డోనాల్డ్ ట్రంప్ రూపంలో ఉన్న అమెరికన్ ఫాసిస్టు శక్తిని నిలువరించేది ఎవరు ? తదుపరి లక్ష్యం మెక్సికో, కొలంబియా, క్యూబా అని కూడా ట్రంప్ చెప్పాడు. అది అక్కడితోనే ఆగదు. రెండవ ప్రపంచ యుద్ధంతో భౌతిక వలసలు సాధ్యం కాదని గ్రహించిన సామ్రాజ్యవాదులు ప్రపంచీకరణ పేరుతో మార్కెట్లను స్వాధీనం చేసుకొనేందుకు చూశారు. అది కూడా సాధ్యం కాదని అనుభవం తేల్చింది. అందుకుగాను అంతకు ముందు నాటి ఆక్రమణలు మినహా మరో మార్గం లేదని, గతంలో తమ పెరటి తోటగా పరిగణించిన లాటిన్ అమెరికాతోనే ప్రారంభం అని వెనిజులా ఉదంతం స్పష్టం చేసింది. అంతకు ముందు డెన్మార్క్ స్వయంపాలిత గ్రీన్‌లాండ్ తమకు కావాలని చెప్పిన సంగతి తెలిసిందే. ఏది కావాలంటే దాన్ని స్వాధీనం చేసుకొనే ట్రంప్ తరహా సామ్రాజ్యవాదంగా చరిత్రలో నమోదైంది. ప్రస్తుతం ప్రపంచంలో అస్థిర పరిస్థితి రోజు రోజుకూ పెరుగుతున్నట్లుగా ఉంది. ఉక్రెయిన్, పాలస్తీనాలోని గాజా, వెస్ట్ బ్యాంక్, కాంగో, సూడాన్‌లో దాడులు, అంతర్యుద్ధాలు, రష్యా, ఇరాన్, వెనిజులా లపై ఆంక్షలు, ఐరాస ప్రసంగాల వేదికగా మారి చేష్టలుడిగి చూస్తున్న దిగా మారటం, సోవియట్‌తో ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిన తరువాత అమెరికా అనేక దేశాల మీద దాడులకు పూనుకోవటం, సిరియా, లిబియాల్లో జోక్యం, గాజాలో ఇజ్రాయిల్ మారణకాండకు మద్దతు, ఇరాన్‌పై దాడి, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్‌లో పరాభవం. మొత్తం మీద ప్రపంచంలో విలువైన వనరులను చేజిక్కించుకొనేందుకు అడ్డగోలు చర్యలకు పాల్పడుతున్న అమెరికా తీరు ఇటీవలి కాలంలో మరింతగా ప్రపంచానికి తేటతెల్లమైంది. వెనిజులాలో జరిగిన దుర్మార్గానికి అమెరికా, ఐరోపా, ఇతర అమెరికా అనుకూల దేశాల్లోని మీడియా "ప్రజాస్వామ్యం, చట్టబద్ధమైన పాలన నెలకొల్పే చర్య"గా వర్ణించి జనాన్ని తప్పుదారి పట్టిస్తున్నాయి. అమెరికా చెప్పిన కట్టుకతలనే వల్లిస్తున్నాయి. ఒక పథకం ప్రకారం వెనిజులాలో తన తొత్తు మరియా కొరీనా మచాడోకు నోబెల్ బహుమతి ఇప్పించిన అమెరికా ఇప్పుడు ఆమెతో చిలుక పలుకులు పలికిస్తున్నది. పశ్చిమ దేశాల మీడియాకు అవే వేదవాక్కులుగా చెబుతున్నది. వెనిజులా మాదక ద్రవ్యాల కేంద్రంగా ఉన్నట్లు చివరికి అమెరికా సంస్థలు కూడా చెప్పలేదు. డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్ (డిఇఎ) తాజా నివేదికలో ఒక పేరాలో మాత్రమే పేర్కొన్నది. ఐరాస వంద పేజీల నివేదికలో ఒక్కసారి కూడా ప్రస్తావించలేదు. ఐరోపా సమాఖ్య నివేదికలో కూడా అంతే. అయినా సరే పశ్చిమ దేశాల మీడియాకు అవేవీ పట్టలేదు. మదురో నియంత అంటూ రోత పాటలను పాడుతున్నాయి. గత పాతిక సంవత్సరాలుగా వెనిజులా కొరకరాని కొయ్యగా తయారైంది.

పబ్లిషర్ : కొక్కు రవికుమార్

# 22 శాతం మందికే లక్ష పైన ఆదాయం

## ప్రైవేటులో అగ్రవర్ణాల చదువులు.. ప్రభుత్వ బడుల్లో ఎస్సీ ఎస్టీలు




హైదరాబాద్: తెలంగాణలో కులగణన రిపోర్టులో కీలక విషయాలు వెల్లడ య్యాయి. రాష్ట్రంలోని 78 శాతం కుటుంబాలకు ఆదాయం ఏడాదికి రూ.లక్ష కంటే తక్కువగానే ఉందని తెలిపింది. అదే సమయంలో తెలంగాణ లోని ఎస్సీ,ఎస్టీ వర్గాలు.. అగ్రవర్ణాల కంటే3 రెట్లు వెనుకబడి ఉన్నాయని తేలింది. అదే సమయంలో మొత్తం 242 కులాలు ఉండగా.. అందులో 135 కులాలను అత్యంత వెనుకబ డినవిగా గుర్తించారు. తెలం గాణలో కొన్ని రోజుల క్రితం నిర్వహించిన కులగణన సర్వేకు సంబంధించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నివేదికలో రాష్ట్రంలో కులాలకు సంబంధించిన సమగ్ర సమాచారం బయటికి వచ్చింది. ఈ క్రమం లోనే రాష్ట్రంలో మొత్తం 3.55 కోట్ల మంది ప్రజలు ఉన్నారని వెల్లడించింది. అంతేకాకుండా కులాలకు సంబంధించి కూడా కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. అదే సమయంలో విద్య, ఆర్థిక రంగాల్లో చాలా కుటుంబాలు వెనుకబడి ఉన్నాయని ఈ రిపోర్టు తెలిపింది. తెలంగాణలోని మొత్తం 242 కులాల్లో 135 కులాలు అత్యంత వెనుక బడినవిగా ప్రభుత్వం గుర్తించింది. రాష్ట్ర జనాభాలోని 67 శాతం మంది ప్రజలు ఈ 135 కులాలకు చెందిన వారేనని వెల్లడైంది. ఇక రాష్ట్ర సగటు కంటే ఈ కులాలు ఎక్కువగా వెనుకబడి ఉండటం తీవ్ర ఆందోళన కలిగించే అంశంగా మారింది. మరీ ముఖ్యంగా ఎస్టీల్లో 99 శాతం.. ఎస్సీల్లో 97 శాతం..బీసీల్లో 71శాతం మంది ప్రజలు..తెలంగాణ రాష్ట్ర సగటు కంటే చాలా వెనుక బడి ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఇక అగ్రవర్ణాలకు చెందిన 18 కులాలు రాష్ట్ర సగటు కంటే మెరుగైన స్థితిలో ఉన్నాయని సీబీఐ ర్యాంకింగ్స్ చెబుతున్నాయి.

ఇక రాష్ట్రంలోని 78.2 శాతం కుటుంబాల సంవత్సర ఆదాయం రూ.లక్ష కంటే తక్కు వగానే ఉన్నట్లు ఈ నివేదిక విస్తుపోయే నిజాలను బహి ర్గతపరిచింది. సామాజిక వర్గాల వారీగా చూస్తే.. అత్యధికంగా ఎస్టీల్లో 88.2 శాతం.. ఎస్సీల్లో 86.2 శాతం కుటుంబాలు పేదరికంలో మగ్గిపోతున్నాయని వెల్లడైంది. అదే సమయంలో రాష్ట్రంలోని అగ్రవర్ణాల కంటే ఎస్సీ, ఎస్టీలు మూడు రెట్లు ఎక్కువగా వెనుకబడి ఉన్నట్లు ఈ నివేదిక తెలిపింది. ఇక బీసీలు కూడా అగ్రవర్ణాల కంటే 2.7 రెట్లు వెనుకబడి ఉన్నారని పేర్కొంది. ఇక అగ్రవర్ణాల్లో కూడా దాదాపు సగం మంది అంటే 43.8 శాతం కుటుంబాలు మాత్రమే లక్ష కంటే ఎక్కువ వార్షిక ఆదాయం కలిగి ఉన్నాయని తేలింది. ఏడాదికి రూ.5 లక్షల కంటే అధిక ఆదాయం ఉన్నవారిలో అగ్రస్థానంలో 13.2 శాతంతో అగ్రవర్ణాలు ఉండగా.. ఎస్సీ, ఎస్టీలు కేవలం 2.1 శాతం మాత్రమే ఉన్నారని తేలింది. ఆదాయపు పన్ను కడుతున్న వారిలో 23.5 శాతం మంది అగ్రవర్ణా లకు చెందిన వారేకావడం గమనార్హం..సామాజిక వర్గాల మధ్య వ్యత్యాసాలు విద్యారంగంలో కూడా ఉన్నాయని ఈ నివేదిక తెలిపింది. అగ్రవర్ణాలకు చెందిన వారిలో 34 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్నారు. అదే సమయంలో ఎస్సీల్లో 15 శాతం, ఎస్టీల్లో కేవలం 13 శాతం మంది మాత్రమే ప్రైవేటు బడుల్లో విద్యను అభ్యసిస్తున్నారు. డిప్లొమా అంతకంటే ఎక్కువ ఉన్నత విద్య 31 శాతంతో ఎస్టీలు వెనుకబడి ఉన్నారని వెల్లడైంది. ఇక ఇంగ్లీష్ మీడియం చదువుల్లోనూ 66 శాతంతో అగ్రవర్ణాలు ముందంజలో ఉ ండగా.. ఎస్టీలు 36 శాతానికే పరిమితమయ్యారు.

# భిన్నత్వంలో ఏకత్వం మన దేశ ఔన్నత్యం!

అన్ని మతాలను, సంస్కృతులను గౌరవించటం మన వారసత్వం. కానీ, ఇటీవల కొంతమంది మతోన్మాదంతో ఈ సంస్కృతికి భంగం కలిగిస్తున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. మతం పేరిట ఉన్మాదాన్ని రెచ్చగొట్టటం, వివాదాలు సృష్టించటం తరచూ చూస్తున్నాం. ఉత్తరాఖండ్‌లో ఒక మతోన్మాద మూక ఇలాంటి వివాదాన్నే రగిలించబోతే– ధైర్యంగా ఎదుర్కొన్నాడు దీపక్ కుమార్. 'మనుషుల మధ్య పెరగాల్సింది ప్రేమ. విద్వేషం కానేకాదు." అని గట్టిగా చెప్పి, మానవత్వానికి, మనిషితనానికీ ప్రతీకగా నిలిచాడు. మతాల పేరుతో మనుషుల మధ్య చిచ్చుపెట్టాలని ఉన్మాదులు ప్రయత్నించిన ప్రతిసారీ ఇక్కడ 'మతం కంటే మానవత్వం గొప్పది' అని నిరూపితమవుతూనే ఉంది. తాజాగా ఉత్తరాఖం డ్‌లో జరిగిన ఉదంతం మరోసారి దాన్ని రుజువు చేస్తోంది. అయితే ఈ సారి మరింత ప్రభావ వంతంగా కనిపిస్తోంది. నిస్సహాయ స్థితిలో ఉన్న ఓ వృద్ధ ముస్లింకి అండగా నిలబడిన హిందూ యువకుడిని, దాడి చేస్తున్న మూక 'నువ్వెవరు?' అని ప్రశ్నించింది. అప్పుడు ఆ యువకుడు.. 'నేను.. మహ్మద్ దీపక్‌ని. నేను హిందువుని. అంతకంటే ముందు నేను భారతీయుడిని' అని తీక్షణమైన చూపులతో సమాధానం చెప్పాడు. ఆ మాటలు మాట్లాడుతున్న దీపక్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. 'రాజ్యాంగ బద్ధంగా ఈ దేశాన్ని పాలించుకుంటాం' అని ప్రమాణం చేసుకుని 75 ఏళ్ల గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న రోజున, ఆ స్ఫూర్తికి విరుద్ధంగా ఈ ఘటన జరిగింది. ఉత్తరాఖండ్ కొత్ద్వార్ పటేల్ వీధిలో 70 ఏళ్ల ముస్లిం వ్యక్తి 'బాబా స్కూల్ డ్రెస్ అండ్ మ్యాచింగ్ సెంటర్' పేరుతో ఓ దుకాణం నడుపుతున్నారు. మూడు దశాబ్దాలుగా ఆ పేరుతోనే నిర్వహిస్తున్నారు. ఇప్పుడు ఆయన పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన కుమారుడు షోయబ్ షాపు బాధ్యతలు తీసుకున్నారు. మొన్న జనవరి 26న కొంతమంది భజరంగ్ దళ్ వ్యక్తులు వచ్చి షాపులో ఉన్న షోయబ్‌ని, ఆయన తండ్రిని తీవ్ర దుర్భాషలాడారు. 'బాబా' పేరు హిందువుల పేరని, ఆ పేరుతో షాపు నిర్వహించకూడదని హుకుం జారీచేశారు. హిందూ పేరు పెట్టుకుని ఓ ముస్లిం షాపు నడపడం ఏంటని కళ్లెర్రజేశారు. ఈ హఠాత్ పరిణామా నికి ఆ వృద్ధుడు నిలువెల్లా కంపించిపోయాడు. షోయబ్ ఆ వ్యక్తులకి సర్దిచెప్పేందుకు నానా తిప్పలు పడుతున్నాడు. ఇది కొత్తగా పెట్టుకున్నది కాదని, 30ఏళ్ల నుండి దీన్ని ఇలాగే నడుపు కుంటున్నామని బతిమాలాడాడు. అయినా ఆ మూక వినిపించుకోలే దు. గట్టి గట్టిగా అరుస్తూ వాళ్లని భయభ్రాంతులకు గురిచేశారు. అప్పుడు అక్కడే, పక్క షాపులో ఉన్న దీపక్ ఈ మొత్తం వ్యవహారాన్ని చూశాడు. వెంటనే ఆ మూకని ఎదుర్కొనేందుకు, ఆ ముస్లిం సోదరు లకి సాయంగా ఉ ండేందుకు ముందుకు వచ్చాడు. దీపక్ మామూ లుగా రాలేదు. 'ఏంటి భారు ఈ గలాటా! 'బాబా' పేరు పెట్టుకుంటే మీకేంటి? ముందు ఇక్కడి నుండి వెళ్లిపోండి?' అని తీవ్రస్వరంతో చెప్పాడు. వెంటనే మూకలోని ఓ వ్యక్తి 'నువ్వెవరు? అసలు వీళ్లకి నువ్వు ఏమవుతావు?' అని ప్రశ్నించాడు. 'నేను మహ్మద్ దీపక్!. నేను హిందువుని. నా మతం అంటే నాకు ఎనలేని గౌరవం. అయితే అంతకంటే ముందు నేను భారతీయుడిని' అని దీపక్ సమాధానం చెప్పాడు. ఇదంతా జరుగుతున్నప్పుడే మరికొంతమంది హిందూ యువకులు వచ్చి దీపక్‌కి సాయంగా నిలబడ్డారు. మూకని వెళ్లగొట్టారు. గొడవ ఇంతటితో ఆగిపోలేదు. మూకతో దీపక్ మాట్లాడిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మత సామరస్యానికి చిహ్నంగా నిలిచిన అతని ధైర్యసాహసాలకి దేశ నలుమూలల నుండి ప్రశంసలు వెల్లువెత్తాయి. అది సహించలేని కుహనా దేశభక్తులు ఈసారి దీపక్‌పై తమ ద్వేషాన్ని వెళ్లగక్కారు. జనవరి 31న జిమ్ నిర్వాహకుడైన దీపక్‌కి వ్యతిరేక నినాదాలు చేస్తూ వందల సంఖ్యలో భజరంగ్ దళ్ సభ్యులు కొత్ద్వార్ చేరుకున్నారు. దీపక్ 'జిమ్'ని దిగ్బంధం చేశారు. 'ముస్లిం వ్యతిరేక నినాదాలు చేస్తూ.. నువ్వు కూడా వాళ్లల్లో చేరిపో' అని దుర్భాషలాడారు. అయినా వాళ్ల అక్కసు చావలేదు. వృద్ధుడైన 60 ఏళ్ల తమ కార్యకర్తపై దీపక్ దాడి చేశాడని నిందలు వేసి, పోలీసు స్టేషనులో కేసు పెట్టారు. ఇక్కడ విచారించాల్సిన విషయం మరొకటి జరిగింది. ఆ రోజు జరిగిన దాడిలో ఇరుపల నుండి వచ్చిన ఫిర్యాదులని తీసుకున్న పోలీసులుమూక సభ్యులని వదిలిపెట్టి, దీపక్‌ని పోలీస్ స్టేషనుకి తీసుకెళ్లారు. పగలంతా అక్కడే వుంచి రాత్రికి ఇంటికి పంపారు. దీపక్‌పై వాళ్లు పెట్టిన కేసు ఇంకా ఉంది. దీపక్‌ని, కుటుంబసభ్యులని బెదిరిస్తూ అప్పటి నుండి ఫోన్ కాల్స్ వస్తూనే ఉన్నాయి. జిమ్ కూడా మూతబడింది. ఇదంతా దీపక్‌కి వచ్చిన అనుకోని కష్టం. దీనిపై దీపక్ మాట్లాడుతూ, 'వాళ్లు ఎన్ని బెదిరించినా నేను భయపడను. ఆ రోజు నేను ఏదైతే చెప్పానో (మహ్మద్ దీపక్) దానికే కట్టుబడి ఉంటాను. ఈదేశంలో అన్నిమతాలు సమానం. ఇక్కడ ఎవరూ హిందువు లు, ముస్లింలు, సిక్కులు, జైనులు కాదు. అందరూ భారతీయులు. మతం కంటే ఇక్కడ మానవత్వం కనిపిస్తుంది. అందుకే ఆ రోజు నేను వాళ్లకి అండగా నిలబడ్డాను. నాలాగే ఈ దేశంలో ఎంతోమంది ఉన్నారు. వారే అసలైన భారతీయులు. నా సహోదరులు' అని దీపక్ ఎంతో గంభీరంగా చెప్పాడు. 'భారతీయత' అన్న పదానికి అసలైన అర్థం ఇదే కదా!: ఈ ఘటన తరువాత వస్త్ర దుకాణాల కమిటీ వ్యక్తులు కూడా దీనిపై స్పందించారు. 'మతం పేరుతో మా మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే మేం ఊరుకోం. ఎప్పటి నుండో మేమంతా కలిసిమెలిసి ఇక్కడ వ్యాపారాలు చేసుకుంటున్నాం. గతంలో ఎప్పుడూ ఇలాంటి ఘటనలు జరగలేదు. ఇప్పుడు మీరు వచ్చి గలాటా చేస్తుంటే చూస్తూ కూర్చోం' అంటూ ఖరాఖండిగా మధ్య వయస్కుడైన ఓ హిందూ వ్యక్తి మీడియాతో మాట్లాడారు. దేశంలో ఎక్కడో ఓ చోట ఈ తరహా ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. విద్వేషం రెచ్చగొట్టాలని చూసిన ప్రతిసారీ హిందూ, ముస్లిం ఐక్యతని చాటే వ్యక్తులు కనప డుతూనే ఉన్నారు. మొన్నీమధ్య తమకి వ్యతిరేకంగా వార్తలు రా స్తున్నాడని, అధికారుల సాయంతో కాశ్మీరీ ముస్లిం జర్నలిస్టు ఇంటిని కూల్చేస్తే, వాళ్లకి తన ఇంటి పత్రాలు ఇచ్చి దాతృత్వం చాటుకున్న వ్యక్తి ఓహిందువు. 'ముస్లిం దర్జీల దగ్గరికి హిందూ మహిళలు వెళ్లొ ద్దని, కొలతల పేరుతో వారు అసభ్యంగా ప్రవర్తిస్తార'ని 24 ఏళ్ల కిందట ఆంక్షలు పెట్టినప్పుడు ప్రముఖ పర్యావరణ వేత్త, పద్మ భూషణ్ గ్రహీత డాక్టర్ అనిల్ పి.జోషి భార్య సంధ్య జోషి, ఆమె సోదరి గీతా ఆ ఆరోపణలని తీవ్రంగా ఖండించారు.

# రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తే చరిత్ర క్షమించదు



రాష్ట్రంలో మన భారత రాజ్యాంగ పీఠిక అభాసు పాలవుతున్నది. పౌరుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వేదన కలిగిస్తున్నది. బాధ్యతాయుత ప్రభుత్వం చేయాల్సిన పని ఇలా కానే కాదు. రెండున్నరేండ్ల కాంగ్రెస్ పాలన కాళరాత్రులను ప్రజల జీవితాల్లోకి ప్రవహింప చేస్తున్నది. చట్టం ముందు అందర్నీ సమానంగా చూస్తామని, ప్రజల ప్రాణాలు, ఆస్తులకు రక్షణ కల్పిస్తామని ప్రమాణం చేసిన నాయకులు వాటిని గాలికొదిలేస్తున్నరు. ఎవ్వరూ చెప్పినా.. ఎంత చెప్పినా.. ప్రజల గగ్గోలు పెడుతున్నా... గోడు గోడమని గోస పడుతున్నా కనీసం కనికరించడం లేదు. ఎప్పుడు ఎవరి ఇండ్లు కూల్చేస్తారో తెలియదు. ఎప్పుడు ఎక్కడ హైడ్రాపేరుతో బుల్డోజర్లు వస్తాయో తెలియని భయానక వాతావరణం నేడు రాష్ట్రంలో కన్పిస్తూ ఉన్నది. ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచింది. ఏడో గ్యారెంటీగా భావప్రకటనా స్వేచ్ఛను కూడా ఇస్తామని హామీ ఇచ్చింది. కానీ ప్రజల ఆస్తులు కూలుస్తామని ఎనిమిదో గ్యారెంటీని చెప్పకుండా దాచుకున్నది. ఇప్పుడు తమ రహస్య ఎజెండాను అమలు చేస్తున్నదనే అనుమానం ప్రజల్లో కలిగేలా వ్యవహరిస్తున్నది. ప్రభుత్వ వ్యవహార శైలి గురించి మరింత నిర్దుష్టంగా చెప్పాలంటే భారత రాజ్యాంగం పౌరులకు ఇచ్చిన హామీ అయిన ఆర్టికల్ 19, 21తో పాటు చట్టబద్ధమైన ఆస్తి హక్కును కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కాలరాస్తున్నది. తమ జీవన భద్రతకు ప్రభుత్వం గ్యారెంటీ ఇవ్వాల్సి ఉంటుంది. 1973లో సుప్రీం కోర్టు చరిత్రాత్మక తీర్పును వెలువరించింది. అదే కేశవానంద భారతీ కేసుగా చరిత్రకెక్కింది. పౌరుల హక్కుల కంటే పార్లమెంట్, అసెంబ్లీ చేసిన చట్టాలు మహోన్నతమైనవి ఏమీ కాదని చెప్పింది. హైడ్రాపై అసెంబ్లీ ఆమోదముద్ర వేయించుకున్నంత మాత్రాన ప్రజల ఆస్తులను, వారి గౌరవ ప్రదమైన జీవితాలను ధ్వంసం చేసేహక్కు చట్టసభలకు ఉ ంటుందా? ప్రజల జీవితాలకు రక్షణ లేకుండా చేయాలని చట్టాలు చెప్తున్నాయా.? ప్రభుత్వం వహరిస్తున్న తీరు ముమ్మాటికీ రాజ్యాంగ విరుద్ధం కాదా? 1960–80 మధ్య కాలంలో భారత రాజ్యాంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొన్న సందర్భం. ఎస్ఆర్ బొమ్మై కేసు, కేశవానంద భారతి కేసుతోపాటు చాలా కేసుల్లో న్యాయస్థానాలు చొరవ తీసుకోవ డం వల్ల భారత ప్రజాస్వామ్య సజీవతకు బీజం పడింది. అంతేకాదు పౌరులు గౌరవప్రదంగా, నిర్భయంగా జీవించే ధైర్యాన్ని కూడా న్యాయ స్థానాలు కల్పించాయి. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహ రిస్తున్న తీరుపై కోర్టులు మొట్టికాయలు వేసినా తన తీరు మార్చుకో వడం లేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చీ రాగానే కూల్చివేతలు మొదలు పెట్టింది. ఇది ఇటీవల పరాకాష్టకు చేరింది. ఖమ్మం జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న వెలుగుమట్లలో పేదలకు చెందిన వందలా ది నివాసాలను ధ్వంసం చేసింది. ప్రజల పట్ల ప్రేమ లేకపోవడమే ఇందుకు కారణమా? లేకపోతే చట్టాల పట్ల గౌరవం లేకపోడమే కారణమా? తమను ఎవ్వరూ ఏమీ చేయలేరని అనుకుంటున్నారా? కాంగ్రెస్ పార్టీ తమది ప్రజాస్వామ్యయుత నేపథ్యం అని చెప్పకుంటుంది. కానీ చర్యలు మాత్రం దానికి భిన్నంగా ఉంటాయి. భవిష్యత్తు అభివృద్ధి కోసమని గడిచిన ఏడు దశాబ్దాలుగా ఇక్కడి పేదలకు జీవనాధారమైన భూములు కోల్పోయారు. ఎక్కడెక్కడి వారో ఇక్కడికి వచ్చి వ్యాపారాలు చేసుకుంటున్నారు. స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. ఇక్కడి వారు మాత్రం మౌలిక సదుపాయాల కోసమని, నైట్‌మార్కెట్ కోసమని నివాసాలను, భూములను కోల్పోతున్నారు. మన రాజ్యాంగం ఇచ్చిన హామీ ప్రకారం ఎవరైనా ఎక్కడైనా జీవించొచ్చు, వ్యా పారాలు చేసుకోవచ్చు. నివాసాలు ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ ఇతరుల కోసం తరాలకు తరాలు ఆస్తులు కోల్పోవడాన్ని రాజ్యాంగం సమర్థిస్తుందా? ఇక్కడి పేదలను నిలువునా ముంచుతామని అంటే నిర్దేశిత చట్ట నియామాలు మౌనంగా ఉంటాయా? ఎలాంటి అభివృద్ధి అయినా సరే విధ్వంసం, విస్తాపనకు ప్రత్యామ్నాయాలు లేనే లేవా? ఈ తీరులో పాలకులు ఎందుకు ఆలోచించడం లేదు? మూసీ సుందీకరణ కోసం సుమారు యాభై కిలోమీటర్ల మేర లక్షలాది నివాసాలను ధ్వంసం చేస్తామని అంటే ఎట్లా ఊరుకోవాలి? చిన్నచిన్న పనులు చేసుకొని పొట్ట పోసుకుంటున్న బడుగు జీవుల గూళ్లను చెదరగొడ్తామంటే ఎట్లా? మధ్యతరగతి వారి జీవితపు కలం సొంత ఇల్లు. బ్యాంకు లోన్లు తీసుకొని ఏండ్లకు ఏండ్లు కిస్తీలు కట్టుకుంటున్న వారి ఆశలను అడియాశలు చేస్తామంటే ఎట్లా? ప్రైవేటు రంగంలో జీవన భద్రతకు గ్యారెంటీ లేదు. అప్పుల మధ్యనే జీవితం సాగుతూ ఉంటుంది. అలాంటి వారికి రేపటి నుంచే మీ ఇండ్లు ఉండవు పోండి! అంటే వారు ఎక్కడ తలదాచుకోవాలి? జీవితం అల్లకల్లోలం అవుతున్నట్టే కదా? తాజాగా సంగారెడ్డిలో హైడ్రా కూల్చివేతల గురించి మీడియాలో వీడియోలుచూస్తే భయాందోళనలు కలుగుతున్నాయి. కూల్చే యంత్రా నికి హృదయం లేదు. కానీ పైనుంచి ఆదేశాలిచ్చే వారికి, వాటిని అమలు చేసే వారికి హృదయం ఉంటుంది కదా? అది పనిచేయడం లేదు ఎందుకు? లేకపోతే అధికారానికి కండ్లు ఉండవు, సంపదకు ఆత్మ ఉండదనే నానుడిని నిజం చేస్తున్నారా? ఎవరెట్లా అనుకున్నా తాము అనుకున్న విధంగా ముందుకెళ్తామనే ప్రభుత్వ పెద్దలు భావిస్తున్నారా? కాంగ్రెస్ పాలనలో కూల్చడం తప్పా నిర్మించడం ఎక్కడైనా ఉన్నదా? కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమున్నదని భూతద్దం పెట్టి వెతికినా కనిపించదు. అంతా తమ ఇష్టం అనే భావనతో పాలకులు ఉంటే గనుక ముమ్మాటికీ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నట్టే, పౌరుల జీవన భద్రతను గాలికి వదిలేసినట్టే.. భారత రాజ్యాంగ పీఠికకు తూట్లు పొడుస్తున్నట్టే. ఇప్పటికైనా కాంగ్రెస్ పాలక పెద్దలు తప్పును సరిచేసుకోకుంటే చరిత్ర అస్సలు క్షమించదు.

# 22 ఏ పై బీఆర్ఎస్.అనవసర రాద్ధాంతం

### - పోచారం ఆవేదనను అర్థం చేసుకున్నాం
### - కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం
### - టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ఆగస్టు 20 (ప్రజాగళం)**22 ఏ పై బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. నిజామాబాద్ నగర శివారులోని మల్లారం గ్రాండీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన తాజా రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.కింది స్థాయిలో జరిగిన తప్పిదం మా దృష్టికి వస్తే లోపాలను సరిదిద్దాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు అయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.తప్పిదం జరిగిందని సాక్ష్యతు మంత్రి ప్రకటించి సరిదిద్దుతున్నారని స్పష్టం చేశారు. ఇకమీదట 22 ఏ వల్ల భూదందా, భూముల అన్యాక్రాంతానికి అవకాశం ఉండదని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.మా ప్రభుత్వం లో సామాన్యులకు అన్యాయం జరిగితే గాంధీ భవన్ తలుపులు తట్టవచ్చని సూచించారు.పోచారం శ్రీనివాస్ రెడ్డి విషయం లో స్పందిస్తూ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. పోచారం ఇటీవల చేసిన వ్యాఖ్యల పై ఆయన తో మాట్లాడడం జరిగిందన్నారు.ఆయన ఆవేదన ను అర్థం చేసుకున్నామని, పోచారం ఆవేదన వెనుక బాధ ఉందన్నారు.నామినేటెడ్ పదవుల్లో కాంగ్రెస్ లో సీనియర్ నేతలకు 70 శాతం పదవులు ఇవ్వడం ఖాయమన్నారు. బాన్సువాడ లో పాత కొత్త నేతల కలయిక తో ముందుకు వెళు _న్నామన్నారు.పోచారం కాంగ్రెస్ సిద్ధాంతాలకు , సంక్షేమానికి మద్దతుగా ఉన్నారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.కొండా సుస్మిత వ్యాఖ్యల పై.. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ స్పందన.:కొండా సుస్మిత వ్యాఖ్యలు బాధాకరం, తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.సుస్మిత వ్యాఖ్యల పై మంత్రి కొండా సురేఖ కు షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు.కొండా సురేఖ మంత్రి పదవిలో ఉన్నారు కాబట్టి వివరణ కోరడం జరిగిందన్నారు. షో కాజ్ నోటీస్ కు వివరణ ఇచ్చాక తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుందన్నారు.చిన్నారెడ్డి సీనియర్ నాయకులు



, పార్టీ లైన్ దాటితే క్రమ శిక్షణ చర్యలు తప్పవని మహేష్ కుమార్ గౌడ్ హెచ్చరించారు.అభ్యర్థులను ఎవరు ప్రకటించిన అవి చెల్లవని స్పష్టం చేశారు.పార్టీలో ఓ విధానం ఉంటుందన్నారు.ఎన్నికల కమిటీ, సీడబ్ల్యూసీ నిర్ణయం ప్రకారం అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ గౌడ్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ నాయకులు, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం



**నిజామాబాద్ సిటీ , ఆగష్టు 20(ప్రజాగళం )** దేశ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ వద్ద స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలను, యువత, సాంకేతిక రంగం, స్థానిక సంస్థలకు అధిక ప్రాధాన్యత కల్పించిన ఆయన దూరదృష్టిని టీపీసీసీ చీఫ్ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఉమారాణి ,డీసీసీ అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని రాజీవ్ గాంధీకి నివాళులు అర్పించారు.

# ఉప సర్పంచ్ లకు అధికారాలు ఇవ్వాలి

### - చెక్ పవర్ ను మార్చొద్దు, స్టాండింగ్ కమిటీలలో ప్రాధాన్యత ఇవ్వాలి -ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్




**నిజామాబాద్ సిటీ , ఆగష్టు 20 (ప్రజాగళం )**ఉప సర్పంచ్ లకు అధికారం ఇస్తూ స్టాండింగ్ కమిటీలలో ప్రాధాన్యత కల్పించాలని ఉపసర్పంచ్ ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సందీప్ గార్డెన్ లో కామారెడ్డి నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల ఉప సర్పంచుల ఫోరం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ మాట్లాడుతూరాష్ట్ర వ్యాప్తంగా ఉపసర్పంచులకుగౌరవ వేతనం కల్పిస్తూ,ప్రారంభోత్సవాల శిలాఫలకాల మీద పేర్లు పెట్టాలని , స్టాండింగ్ కమిటీలలో వైస్ చైర్మన్ హటరీదా ఇవ్వాలని డిమాండ్ చేశారుగ్రామ పంచాయతీలలో ప్రజాస్వామ్యం పారదర్శకత, సమిష్టి బాధ్యత అమలు కోసం పలు అధికారాలు కల్పించబడ్డాయన్నారు.ముఖ్యంగా చటంలోని సెక్షన్ 38 ప్రకారం సర్పంచ్ గైర్హాజరైనప్పుడు లేదా పదవి ఖాళీ అయినప్పుడు, విధులు నిర్వహించలేని పరిస్థితులలో ఉప సర్పంచ్ కు సర్పంచ్ అధికారాలు వినియోగించుకునే హక్కు కల్పించబడినదన్నారు . ఈ విధానం వలన గ్రామపంచాయతీలో అవినీతి నియంత్రణ బాధ్యతాయుత పాలన, ప్రజాధనం సరైన వినియోగం సాధ్యమవుతుం దన్నారు.ఉపసర్పంచ్ లు,వార్డు మెంబర్లు కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులేనని .ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు, పంచాయతీ పరిపాలనలో వారు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారన్నారు.అయినగాని వారు నిర్వహిస్తున్న సేవలకు తగిన గౌరవ వేతనం లేకపోవడం చాలా బాధాకరమన్నారు. ఉపసర్పంచ్లకు 5000/-,వార్డు సభ్యులకు 3000/- రూపాయలను ప్రభుత్వం గౌరవ వేతనంగా కల్పించాలని రాష్ట్ర ఫోరమ్ తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అదే విధంగా గ్రామపంచాయతీ తీర్మానాల పత్రాల మీద ఉపసర్పంచ్ లకు కూడా సంతకం చేసే హక్కు కల్పించాలన్నారు..శిలాఫలకాల మీద ఉపసర్పంచ్ ల పేర్లు చేర్చాలన్నారు.అంతేకాక మండల స్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశాలకు ఉపసర్పంచ్ లను ఆహ్వానించాలని, గ్రామ పంచాయతీలోని వివిధ స్టాండింగ్ కమిటీలలో సర్పంచ్ ను చైర్మన్ గా గుర్తించినప్పుడు,ఉపసర్పంచ్ ను వైస్ చైర్మన్ గా గుర్తించాలన్నారు.దీనివలన గ్రామ పాలనలో సమిష్టి బాధ్యత పారదర్శకత, ప్రజాస్వామ్య విధానం మరింత బలోపేతం అవుతాయన్నారు.గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ లకు ఎంత బాధ్యత ఉందో ఉప సర్పంచ్ లకు అంతే బాధ్యత ఉందన్నారు.. ఉపసర్పంచ్ కు అధికారాలు, గౌరవవేతనం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప సర్పంచ్ ల ఫోరమ్ ఉపాధ్యక్షులు వికార్ పాషా,జిల్లా ఉపసర్పంచుల ఫోరం అధ్యక్షులు మహేష్, జిల్లాలోని వివిధగ్రామాల ఉపసర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# జోగినులలకు ప్రభుత్వం పంపిణి చేసిన భూముకుఅక్రమ పట్టా..?

### - లబ్ధిదారులను బెదిరిస్తూ,వేదిస్తున్న సదరు వ్యక్తులు....తమపైనే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు.... 2018 కి ముందు నుండి భూముల రికార్డులు ఇవ్వాల ని తహసీల్దార్ దత్తాద్రి కి లబ్ధిదారులు వినతిపత్రం అందజేత... అక్రమ పట్టాను వెంటనే రద్దు చేయాలని లబ్ధిదారులు డిమాండ్...

**ఎడపల్లి ఆగస్టు 20:** (ప్రజా గళం) నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం జాన్కంపేట్ గ్రామానికి చెందిన ఎన్ఎస్ఎఫ్ భూ లబ్ధిదారులమైన తమను నిజామాబాద్ కు చెందిన కొందరు వ్యక్తులు తమను బెదిరిస్తూ,వేదిస్తున్నారని వెంటనే వారిపై చర్య లు తీసుకొని మాకు న్యాయం చేయాలని బాధితులు తహసీల్దార్ దత్తాద్రి ని కోరారు.ఈ మేరకు గురువారం లబ్ధిదారులు తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఎడపల్లి గ్రామ శివారులో జోగినిలకు పంపిణి చేసిన భూములకు సంబందించిన రికార్డులు ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. అనంతరం బాధిత లబ్ధిదారులు విలేకరులతో మాట్లాడుతూ..1993లో ఎడపల్లి మండ లం జాన్కంపేట్ గ్రామానికి చెందిన సుమారు 10 మంది జోగినిలకు,ఎడపల్లి గ్రామ శివారులో 10 ఎకరాల ఎన్ఎస్ఎఫ్ భూములు ఎకరం చొప్పున ఇవ్వడం జరిగింది అని తెలిపారు. 2018 వరకు తాము కబ్జాలో ఉన్నామని,భూముల్లో పంట సాగు చేసు కుంటున్నామ ని అన్నారు.కేసీఆర్ ప్రభుత్వంలో కొత్తగా ఇచ్చిన పట్టా పాస్ బుక్ ల ద్వారా పట్టా చేయించుకొని మా భూము లు అని కొందరు వ్యక్తులు బెదిరింపులకు గురిచేస్తున్నా రని అన్నారు.ఇప్పటికి మా పేరున ఆన్ లైన్ పహాణి ఉందని,అయితే మాకు తెలియకుండా మా భూముల ను నిజామాబాద్ కు చెందిన వ్యక్తులు ఆన్ లైన్ పహాణి చేసుకున్నారని తెలిపారు.ఇప్పటికి కబ్జాలో తామే ఉన్నామని,పంటలు చేసుకుంటున్నామని బాధితులు తెలిపారు.మా భూములను మేము చేసుకుంటే సదరు వ్యక్తులు వచ్చి తమను వేదిస్తూ,బెదిరిస్తున్నారని ఆరో పించారు.అక్రమ పట్టా చేసుకున్న వ్యక్తులు పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయడం,నేను కాంగ్రెస్ లీడర్ ని,నిజామాబాద్ కార్పొరేటర్ ను అంటూ పిసిసి చీప్ మహేష్ కుమార్ గౌడ్ తెలుసు,అందరు తెలుసు అని, మా భూమి మాకు వదిలేస్తారా లేదా అంటూ బెదిరించ డంతో పాటు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు





చేస్తూ తమను వేదిస్తున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా 2018 రికార్డ్ లో బుక్ లు వచ్చినవి ఉన్నవి,మా పేరున బుక్ లు ఇవ్వడం జరిగింది అని,మా బుక్కులు ఆపేసి ఇతర వ్యక్తుల పేరున బుక్కులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.మా బుక్కులు మాకు ఉండగా రెవిన్యూ అధికారులు మరొక్కరి పేరున పట్టా చేయడమేమిటని అన్నారు.ఇలా చేయడం ఎంతవరకు న్యాయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జోగినిలకు ప్రభుత్వం ఇచ్చిన భూములు తమ పేరున ఉన్నందున,సంబందిం చిన భూమి రికార్డులు ఇప్పించి,అక్రమంగా లబ్ధిపొంది న పట్టాను రద్దు చేసి జోగినులకు న్యాయం చేయాలని కోరారు.

# టీబి ముక్త భారత్ పై స్పెషల్ ఆఫీసర్లకు శిక్షణ





**నిజామాబాద్ వైద్య విభాగం ఆగస్టు 20( ప్రజాగళం )** జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోని క్షయ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి ప్రత్యేక అధికారులకు టిబి ముక్తభారత్ అభియాన్ పై ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఐ డి ఓ సి సమావేశ మందిరంలో గురువారం నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ భవేష్ మిశ్రా, అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పోషకాహార పారితోషము (డిబిటి) ను జనవరి నుండి జూన్ వరకు మంజూరైన నిధులను 100% పూర్తి చేయాలన్నారు, జిల్లాలో ఇప్పటివరకు కేవలం 47% మాత్రమే పూర్తి చేసినందున మిగతాది త్వరలోనే పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా 126 క్షయ వ్యాధిగ్రస్తులకు ఆధార్ లింకు బ్యాంక్ అకౌంట్ లేనందు వల్ల డిబిటి తిరస్కరించడం జరిగిందని, వారిని కూడా ఆధార్ లింక్ బ్యాంక్ అకౌంట్ లను చేయించి డిబిటిని ఇవ్వాలన్నారు. అన్ని మండలాలలో ఉన్న ప్రత్యేక అధికారుల సహాయ సహకారాలతో స్వచ్ఛంద సేవా సంస్థలను మోటివేట్ చేస్తూ క్షయ వ్యాధిగ్రస్తులకు ఫుడ్ బాస్కెట్లు ఇచ్చే లాగా చూడాలన్నారు. క్షయ వ్యాధిపై వివరణత్మకమైన సమాచారం కంటే క్షేత్రస్థాయిలో సాధించిన లక్ష్యం, ఎదురైన అవరోధాలను దృష్టిలో ఉంచుకొని మిగతా లక్ష్యాన్ని సాధించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి. రాజశ్రీ మాట్లాడుతూ, జిల్లాలో ప్రస్తుతం 975 క్షయ వ్యాధిగ్రస్తులు ఉన్నారని, ప్రతి మండలంలో ఉన్న స్పెషలాఫీసర్, ఐదుగురు ఎన్సిసి వాలంటీర్లు, ఐదుగురు మేరా యువభారత్ వాలంటీర్లతో కలిపిఆ మండలంలో ఉన్న క్షయ వ్యాధిగ్రస్తుల పై దృష్టి సారించాలన్నారు. ప్రతి ఒక్క ఉద్యోగి ఒక క్షయ వ్యాధిగ్రస్తుడికి పోషకాహార కిట్టును ఇచ్చేలా ప్రోత్సహించాలన్నారు. టీబీ ఎంబీఏ 1.0 2025లో జనవరి నుండి జూన్ వరకు 97% చికిత్స పూర్తయిందని అన్నారు. నిక్షయ్ పోర్టల్ ను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని, నిక్షయ్ మిత్ర లో సైకో సోషల్ మిత్ర, న్యూట్రిషన్ సపోర్ట్ మిత్ర, డయాగ్నోసిస్ సపోర్ట్ మిత్ర గా నమోదు చేయాలన్నారు. ఆ తర్వాత క్షయ వ్యాధికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాన్ని పిపిటి ద్వారా డిటిసి ఓ డాక్టర్ దేవీ నాగేశ్వరి చెప్పడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఎ పి డి సాయన్న, జడ్పీ సీఈవో సాయాగౌడ్, డి ఐ ఓ డాక్టర్ అశోక్, జిల్లా ఉప వైద్యాధికారి నిజామాబాద్ డివిజన్ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ డాక్టర్ వెంకటేష్ డాక్టర్ నవ్య, వివిధ మండలాల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్లపై వైద్యాధికారుల మెరుపు దాడులు




### - నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్ల కు షోకాజ్ నోటీసులు

**నిజామాబాద్ వైద్య విభాగం ఆగస్టు 20 (ప్రజాగళం)**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆధ్వర్యంలో బుధవారం, గురువారం స్కానింగ్ సెంటర్లు పలు క్లినిక్ ల పై మెరుపు దాడులు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న సెంటర్లకు, క్లినిక్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్డు లో గల పి టి ఎస్ స్కానింగ్ సెంటర్, అహమ్మద్ పుర కాలనీలోని క్లినిక్, నిబంధనలు అతిక్రమించిన స్కానింగ్ సెంటర్లను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ బి రాజశ్రీ తనిఖీ చేసి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.పి టి ఎస్ స్కానింగ్ సెంటర్ లో ఓపి రిజిస్టరు, ఫామ్ ఎఫ్ అసంపూర్తిగా ఉండడం, ఆసుపత్రి పరిసరాలు అ పరిశుభ్రంగా ఉండడం, రిఫరల్ ఫామ్స్ ద్వారా నాన్ మెడికల్ వ్యక్తుల చేత రిఫర్ చేయడం , క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ నిబంధనలు అతిక్రమించినందున షోకాజ్ నోటీస్ జారీ చేశారు.అహ్మద్ పుర కాలనీ లోని మరో ఆసుపత్రి క్లినిక్ లో యునాని వైద్యుడు చికిత్స అందించాల్సింది, యునాని పేరు పెట్టి అలోపతి వైద్యం అందిస్తుండడం, ఆసుపత్రిలో అలోపతి మెడిసిన్స్ లభించడం అదేవిధంగా పిల్లల వైద్య నిపుణులు, శ్రీ వైద్య నిపుణుల సేవలు అందుబాటులో ఉన్నట్లు బోర్డును ప్రదర్శించడం తో వాటిని తొలగించడం జరిగింది, ఈ విధంగా నిబంధనలకు విరుద్ధం ఉండడం చేత షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా గురువారం బోధన్ రోడ్డులోని హయత్ హాస్పిటల్ యాబై పడకల ఆసుపత్రి తనిఖీ చేశారు. ఈ ఆసుపత్రి ఆవరణలో పార్కింగ్ స్థలం, ర్యాంపు లేకపోవడం,త్రీ కలర్ కోడెడ్ బిన్స్ ద్వారా చెత్తను, వేస్టేజ్ ను సేకరించకపోవడం, డాక్టర్ కావ్య ప్రత్యక్షంగా లేకపోవడమే కాక డిజిటల్ సంతకాన్ని ఉపయోగించడం, ఓపి రిజిస్టర్ను అర్హతలేని వ్యక్తుల చేత రాయించడం, ఎంటి పీలో రిజిస్ట్రీ కాకుండానే మే 2025 నుండి గురువారం వరకు నిబంధనలకు విరుద్ధంగా మొత్తం 51 ఆపరేషన్లను చేయడం, రికార్డ్లను రిపోర్టులను అసంపూర్తిగా కలిగి ఉండడం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టి సర్టిఫికెట్ లేకుండానే పిల్లల వైద్య నిపుణుల సేవలను అందించడం, నెలవారి రిపోర్టులను నివేదికలను ఫామ్ ఎఫ్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి అందజేయకపోవడం, పి సి పి ఎన్ డి టి కి సంబంధించిన డేటాను గత ఐదు సంవత్సరాల నుండి వారి దగ్గర లేకపోవడం, అసంపూర్తి స్కానింగ్ రిఫరల్ షీట్స్, గడువుతీరిన ఔషధాలు ఆపరేషన్ థియేటర్లో లభించడం తో నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రిని నిర్వహిస్తున్నందున వారికి కూడా షోకాజ్ నోటీసు అందించడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రాజశ్రీ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా వైద్యాధికారి తో పాటు ఏవో సుమంత్ కుమార్ , డాక్టర్ సుప్రియ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ కీర్తన, డి హెచ్ ఈ,వేణుగోపాల్ నాగరాజు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న అడవులతో భావితరాల మనుగడకు ప్రమాదం

### - పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి
### - వనమహోత్సవంలో మొక్కలు నాటిన టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ఆగస్టు 20 (ప్రజా గళం)**అంతరించిపోతున్న అడవులతో భావితరాల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.నిజామాబాద్ శివారులోని మల్లారం గండి ప్రాంతంలో గురువారం వనమహోత్సవ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా మల్లారం గండి వద్ద నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పచ్చదనం



పెంపొందించడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.కార్యక్రమంలో మేయర్ ఉమారాణి , డీసీసీ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ,పలువురు కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గౌరవప్రద కనీస వేతనం నిర్ణయించి, అమలు చేయాలి




## -ది టియుసిఐ డిమాండ్,

**నిజామాబాద్,ఆగస్టు 20,ప్రజాగళం:** గౌరవప్రద జీవన కనీస వేతనం 39373/- నిర్ణయించాలని ౹ఖజ× జాతీయ కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిఐ జాతీయ ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నరేందర్, ఎం.సుధాకర్ లు మాట్లాడుతూ చట్టబద్ధమైన కనీస వేతనం అనేది నిజమైన అవసరాల ఆధారిత కనీస వేతనంగా ఉండాలని కార్మికులు వారి కుటుంబాలు కేవలం పేదరికంలో జీవించేలా ఉండే స్థాయిలో దానిని నిర్ణయించకూడదని టియుసిఐ డిమాండ్ చేస్తుందన్నారు. 1957 లో 15వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ నిర్దేశించిన నిబంధనలు, 1992లో సుప్రీంకోర్టు గుర్తించిన సూత్రాల ఆధారంగా అవసరాల ఆధారిత కనీస వేతనం 39373/- గా నిర్ణయించాలని టియుసిఐ ప్రతిపాదిస్తున్నదన్నారు. దీనిని చట్టబద్ధ కనీస వేతనంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్మికులకు వేతనాల కోత విధిస్తూ మున్సిపల్ శాఖ ఇచ్చిన ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలన్నారు. సబ్బు, నూనెలు, పాదరక్షలు, యూనిఫాంలు, రెయిన్ కోట్లు అందివ్వాలన్నారు. చనిపోయిన లేదా రిటైర్ ఐన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు అర్హతను బట్టి ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. టియుసిఐ ప్రతిపాదించిన గౌరవప్రద కనీస వేతనాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఉద్యమాలతో నిలదీయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.రాజేశ్వర్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్ కోశాధికారి సాయరెడ్డి, జిల్లా నాయకులు కిరణ్, లింగం, రాజేశ్వర్, నాయకులు గోవర్ధన్, శివకుమార్, శాంతికుమార్, విజయ్, శైలజ, లక్ష్మీ, యాదమ్మ, శంకరయ్య, తిరుపతి, గంగాధర్, రమేష్, రాజు, వినోద్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జాన్కంపేట్ లోని ఫైరింగ్ కేంద్రంలో పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహణ.....

## నిజామాబాద్ పోలీస్ కమీ షనర్ పి.సాయి చైతన్య వెల్లడి.....

**ఎడపల్లి,ఆగస్టు 20:** (ప్రజా గళం)నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,స మక్షంలో ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని జాన్కంపేట్ వద్ద గల పోలీస్ ఫైరింగ్ కేంద్రంలో గురువారం జిల్లా పోలీసు సిబ్బందికి ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది విధుల్లో భాగంగా విని యోగించే ఆయుధాలపై పూర్తి అవగాహన కలిగి ఉం డేలా,ఆయుధాలను సురక్షితంగా, సమర్థవంతంగా వినియోగించే విధంగా ప్రాక్టికల్ శిక్షణ అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సాయి చైతన్య మాట్లా డుతూ..సిబ్బంది నిర్ణీత లక్ష్యాలపై ఫైరింగ్ నిర్వహిస్తూ లక్ష్యసాధన, ఖచ్చితత్వం ,ఏకాగ్రత,ఆయుధాలవినియోగ నైపుణ్యాలను మెరుగుపరు చుకోవాన్నారు. అత్యవ సర పరిస్థితులు,నేరస్తులపై చర్యలు,శాంతిభద్రతల పరిరక్షణ వంటి సందర్భాల్లో పోలీసులు తక్షణమే స్పందించాల్సి ఉ ంటుందని,అందుకు నిరంతర ఫైరింగ్ ప్రాక్టీస్ ఎంతో అవసరమని పోలీస్ కమిషనర్ పేర్కొ న్నారు. అదేవిధంగా ఆయుధాలను వినియోగం చే సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాల ని,క్రమశిక్షణతో వ్యవహరించాలని సిబ్బంది కి సూచించారు. ప్రతి పోలీసు సిబ్బంది తమ ఫైరింగ్ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరు చుకుని,విధి నిర్వహణలో మరింత సమర్థవ ంతంగా పనిచేసేలా సిద్ధంగా





ఉండాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ(అడ్మిన్)ఎన్. శుభం ప్రకాష్,నిజామాబాద్,ఆర్మూర్,బోధన్,టాస్క్ ఫోర్స్,సిటిసి,ట్రా ఫిక్,ఏ.ఆర్,హోంగార్డ్స్,ఐ.టి ఏసిపిలు , సిఐలు,ఎస్హెచ్ఓలు ,ఎస్ఐ లు తదితరులు పాల్గొన్నారు.

# చమురుపైనే చూపంతా..!



న్యూఢిల్లీ: వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను అరెస్ట్ చేయడానికి కారణంగా డ్రగ్స్ బూచిని చూపిస్తున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అసలు లక్ష్యం ఆ దేశంలోని భారీ చమురు నిక్షేపాలను కొల్లగొట్టడమేనని విశ్లేషకులు అంటున్నారు! అమెరికా మాజీ ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు. మదురో నియంత, కిరాతకుడు అనే మాట నిజమే కానీ, ప్రెసిడెంట్ ట్రంప్ చేసిన పని చట్టవిరుద్ధం, నిర్లక్ష్యపూరితం అని విమర్శించారు. యూఎస్ సెనేటర్ బెర్నీ శాండర్స్ ఇచ్చిన పోస్ట్‌లో, వేరొక దేశంపై దాడి చేసే అధికారం ట్రంప్‌నకు లేదని పేర్కొన్నారు. ఇప్పుడు తన నియంత్రణలో ప్రపంచంలోనే భారీ చమురు నిక్షేపాలు ఉన్నాయని, వీటి విలువ రూ.1,557 లక్షల కోట్లు అని ట్రంప్ మీడియాకు తెలిపారు. అమెరికాకు చెందిన పెద్ద ఆయిల్ కంపెనీలు వెనెజువెలాకు వెళ్తాయని, బిలియన్ల డాలర్లు ఖర్చుపెట్టి, సొమ్ము సంపాదించుకుంటాయని చెప్పారు.

వెనెజువెలాలో ఎంత చమురు ఉంది?: అమెరికా ఎనర్జీ ఇన్ఫర్మేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, వెనెజువెలాలో 300 బిలియన్ బ్యారెళ్ల కన్నా ఎక్కువ చమురు నిక్షేపాలు ఉన్నాయి. ప్రపంచంలోని మొత్తం చమురు నిల్వల్లో ఇది 20 శాతం. దీని విలువ రూ.1,557 లక్షల కోట్లు అని అంచనా. ఈ చమురు హెవీగా ఉంటుంది, విద్యుదుత్పత్తి కేంద్రాలు, సిమెంట్ పరిశ్రమలు, నౌకలు, రోడ్డు నిర్మాణం, వాటర్‌ప్రూఫింగ్‌ల కోసం కూడా వాడతారు. అమెరికాకు 50 బిలియన్ బ్యారెళ్ల చమురు నిక్షేపాలు ఉన్నాయి. ఇది లైట్, స్వీట్ క్రూడ్. పెట్రోలు తయారీకి ఇది సరైనదే. ఇతర ఉత్పత్తుల తయారీకి అనువైనది కాదు. వెనెజువెలాలో రోజుకు 1 మిలియన్ బ్యారెళ్ల చమురు మాత్రమే ఉత్పత్తి అవుతుంది. అంటే ప్రపంచం మొత్తం మీద రోజుకు ఉత్పత్తి అయ్యే చమురులో కేవలం 0.8 శాతం మాత్రమే వెనెజువెలాలో ఉత్పత్తి అవుతుంది.

చమురు ఉన్నా వెనెజువెలాకు ఈ దుస్థితి ఎందుకు?: ప్రపంచంలో అత్యధిక చమురు నిక్షేపాలు ఉన్న వెనెజువెలా తలసరి ఆదాయం విషయంలో 2025లో ప్రపంచంలో 127వ స్థానంలో ఉంది. దేశ జనాభాలో 90 శాతం మంది పేదలే. 2018లో ద్రవ్యోల్బణం 1.7 మిలియన్ శాతానికి చేరుకుంది. ఫలితంగా 50,000; 1,00,000 డినామినేషన్ నోట్లను ప్రభుత్వం ముద్రించింది. కోడిగుడ్లు కొనడానికి ప్రజలు 1,00,000 విలువ గల నోట్లను 20 తీసుకోవలసి వచ్చేది. ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతి వల్ల దేశం ఈ దుస్థితిలో ఉంది. దేశ ఆర్థిక వ్యవస్థ మొత్తం చమురుపైన మాత్రమే ఆధారపడింది. 1970వ దశకంలో ఈ దేశంలో రోజుకు 3.5 మిలియన్ బ్యారెళ్ల చమురు ఉత్పత్తి జరిగేది. అంటే, ప్రపంచంలో ఉత్పత్తి అవుతున్న చమురులో సుమారు 7 శాతం అన్నమాట. క్రమంగా చమురు ఈ దేశ అతి పెద్ద బలహీనతగా మారింది. చమురు పరిశ్రమను 1976లో జాతీయాకరణ చేశారు. పీడీవీఎస్ఏ అనే ప్రభుత్వ కంపెనీని ఏర్పాటు చేశారు. 2002-03లో సమ్మె జరిగింది. ప్రభుత్వం 18,000 మంది వర్కర్లను తొలగించింది. చమురు నుంచి బిలియన్ల డాలర్లు సంపాదించినప్పటికీ, నిధులను పొదుపు చేయలేదు. 1980వ దశకంలో ధరలు పతనమవడంతో, మొత్తం వ్యవస్థ కుప్పకూలింది, ప్రజాగ్రహం వెల్లువెత్తింది. 1992లో ప్రజలు ప్రెసిడెంట్ హ్యూగో ఛావెజ్‌పై తిరుగుబాటు చేశారు. కానీ విఫలమయ్యారు. 2004-2008 మధ్య కాలంలో చమురు ధరలు బ్యారెల్‌కు 140 డాలర్లకు పెరిగాయి. భారీ లాభాలు రావడంతో, ప్రభుత్వం ఉచిత గృహ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, చౌక ధరలకు ఆహారం పథకాలను ప్రవేశపెట్టింది. ల్యాప్‌టాప్‌లు, నిత్యావసర వస్తువులను పంపిణీ చేసింది. ప్రభుత్వం బలవంతంగా ఆహార ధరలను తగ్గించింది. ప్రైవేట్ కంపెనీలు నష్టాల్లో కూరుకుపోయాయి. ఫలితంగా ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం చమురు ద్వారా వచ్చిన సొమ్ముతో అన్నిటినీ దిగుమతి చేసుకోవడం ప్రారంభించింది. దేశంలోని పరిశ్రమలు మూతపడ్డాయి, నిరుద్యోగం పెరిగిపోయింది. పీడీవీఎస్ఏని ఏర్పాటు చేసిన తర్వాత చాలా విదేశీ కంపెనీలు ఉత్పత్తిని నిలిపేశాయి. ప్రభుత్వం వాటి ప్లాంట్లను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత విదేశీ పెట్టుబడులు చెప్పుకోదగ్గ స్థాయిలో రాలేదు. నైపుణ్యం గల ఇంజినీర్లు, నిపుణులు పీడీవీఎస్ఏని వదిలిపెట్టారు, వారి స్థానాల్లో రాజకీయ ప్రేరేపిత నియామకాలు జరిగాయి. కొత్త టెక్నాలజీని ప్రవేశపెట్టలేదు, మెషినరీని మెయింటెయిన్ చేయలేదు. ఫలితంగా చమురు వెలికితీత సామర్థ్యం తగ్గుతూ వచ్చింది. 50 ఏళ్ల నుంచి పైప్‌లైన్లను అప్‌డేట్ చేయలేదని, రిఫైనరీలు దయనీయస్థితిలో ఉన్నాయని పీడీవీఎస్ఏ సర్వే చెప్తున్నది. మౌలిక సదుపాయాల పునరుద్ధరణ, ఉత్పత్తి పునఃప్రారంభం కోసం 58 బిలియన్ డాలర్ల మేరకు ఖర్చవుతుంది.

అమెరికా ఆంక్షలు..: గతంలో వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారు అమెరికా. ఛావెజ్ విధానాలు, ప్రకటనల వల్ల ఇరు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత వెనెజువెలా చమురుకు అతి పెద్ద కొనుగోలుదారుగా చైనా మారింది. చమురుకు బదులుగా 10 బిలియన్ డాలర్ల రుణాలను చైనా ఇచ్చింది. 2018లో వెనెజువెలా ప్రభుత్వం అమెరికన్‌డాలర్లలో వ్యాపారాన్ని నిషేధించింది. ఒక డాలర్‌కు 10 బొలివర్స్ ఎక్స్ఛేంజ్ రేట్‌ను నిర్ణయించింది. కానీ మార్కెట్ రేటు ఒక డాలర్‌కు 1,000కిపైగా బొలివర్లు ఉంది. 2019 తర్వాత అమెరికా, ఇతర దేశాలు వెనెజువెలా ఆయిల్ కంపెనీపై ఆంక్షలు విధించాయి. దీంతో చమురు అమ్మకాలు, పెట్టుబడులను ఆకర్షించడం కష్టంగా మారింది. వీటన్నిటి వల్ల వెనెజువెలా దయనీయ స్థితికి చేరింది. వెనెజువెలా నియంత్రణతో అమెరికాకు ప్రయోజనం ఏంటి?: వెనెజువెలాలో సుమారు 303 బిలియన్ బ్యారెళ్ల క్రూడాయిల్ ఉంది.

# టార్గెట్ కమ్మ సామాజిక వర్గం!

గుంటూరు: ఏపీలో రాజకీయాలు అంటేనే సామాజిక సమీకరణలపై ఆధారపడి ఉంటాయి. ఇక్కడ సామాజిక వర్గాలు రాజకీయాలను శాసిస్తుంటాయి. ఫలానా కులం ఫలానా పార్టీ అని చాలా సులువుగా చెప్పవచ్చు. కమ్మ సామాజిక వర్గం అయితే తెలుగుదేశం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అంటే రెడ్డి సామాజిక వర్గం.. కాపులంటే జనసేన.. ఇలా రకరకాలుగా విశ్లేషించుకోవచ్చు. అయితే ఒక రాజకీయ పార్టీకి బలమైన మద్దతుదారులుగా సామాజిక వర్గాలు ఉంటాయి. ఇవి సహజం కూడా. అయితే కొన్ని సామాజిక వర్గాలు కొన్ని పార్టీలను విపరీతంగా ద్వేషిస్తుంటాయి. 2019లో రెడ్డి సామాజిక వర్గం టిడిపిని ద్వేషించింది. 2024 ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కమ్మ సామాజిక వర్గం ద్వేషించింది. అయితే రాజకీయ పార్టీలకు సామాజిక వర్గాల మద్దతు మాట అటుంచితే.. శత్రువులుగా మారిపోవడం ఇటీవల పరిపాటిగా మారింది. అందుకే పార్టీలు ఇప్పుడు సామాజిక వర్గాల వ్యతిరేకి అనే ముద్ర పోగొట్టుకునేందుకు ఎక్కువ ప్రయత్నాలు చేస్తుంటాయి. ఇప్పుడు అదే ప్రయత్నంలో ఉన్నారు వైయస్సార్ కాంగ్రెస్ అధినేత జగన్మోహన్ రెడ్డి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా బలంగా పనిచేసింది కమ్మ సామాజిక వర్గం. ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాల్లో స్థిరపడిన కమ్మ సామాజిక వర్గం వ్యక్తులు ఏకతాటిపైకి వచ్చారు. తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం విశేషంగా కృషి చేశారు. దీనికి కారణం లేకపోలేదు. గత ఐదేళ్ల వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కమ్మ సామాజిక వర్గం ఒక రకమైన దాడి జరిగింది. వారి ఆర్థిక మూలాలపై దాడులు చేసిన సందర్భాలు ఉన్నాయి. ఆ సామాజిక వర్గానికి చెందిన వారి పరిశ్రమలను వెళ్లగొట్టారు. వీటన్నింటికీ తోడు చంద్రబాబును జైలులో పెట్టి ఇబ్బంది పెట్టారన్న కసితో కమ్మ సామాజిక వర్గం ఒకే తాటి పైకి వచ్చింది. అయితే 2019లో రెడ్డి సామాజిక వర్గం చేసిన ఫైట్.. 2024 ఎన్నికల్లో కనిపించలేదు. అది జగన్మోహన్ రెడ్డికి మైనస్ గా మారింది. వాస్తవానికి ఏ సామాజిక వర్గాన్ని దూరం చేసుకోవాలని వ్యూహం ఉండదు ఏ రాజకీయ పార్టీకి. అందుకే జగన్మోహన్ రెడ్డి గత ఐదేళ్లుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇచ్చారు.


# హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన

## సోషల్ మీడియా ద్వారా యువత టార్గెట్

## మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో మనుషుల అక్రమ రవాణా పై అవగాహన పెంచేందుకు ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ రాయపాటి శైలజ కీలక కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో శైలజ నేతృత్వంలో రైల్వే పోలీసులతో కలిసి విజయవాడలో శుక్రవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమం ద్వారా ట్రాఫికింగ్‌పై ప్రజల్లో అవగాహన పెంపుతో పాటు, గుర్తింపు విధానాలపై కూడా వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులతో కలిసి పనిచేస్తున్నామని, ముఖ్యంగా యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ అంశంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు రాయపాటి శైలజ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తమిళనాడుకు చెందిన పీఎం నాయక్ హాజరయ్యారని పేర్కొన్నారు. ట్రాఫికింగ్ అంటే.. ఒకే రకమైన నేరం కాదని, ఇది అనేక రూపాల్లో జరుగుతుందని రాయపాటి శైలజ వ్యాఖ్యానించారు. విద్యార్థులను విదేశాలకు పంపిస్తామని చెప్పి మోసం చేస్తున్నారని తెలిపారు. పలు మార్గాల్లో ట్రాఫికింగ్ జరుగుతుంతోందని వెల్లడించారు. ముఖ్యంగా, బాధితులను గుర్తించడం అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ప్రస్తుతం ట్రాఫికింగ్ మాఫియా తమ విధానాలను మార్చుకుంటున్నాయని, సోషల్ మీడియా ద్వారా కూడా యువతను టార్గెట్ చేస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా బీటెక్ చదువుతున్న విద్యార్థులను విదేశాలకు తీసుకెళ్లి, వారిని సైబర్ నేరాల్లో పాల్గొనేలా చేస్తున్నారన్నారు. ఇది సాధారణంగా కనిపించని కొత్త రకం ట్రాఫికింగ్ అని, దీనిపై ప్రత్యేక అవగాహన అవసరమని తెలిపారు. ట్రాఫికింగ్ బాధితులను గుర్తించడం మాత్రమే కాకుండా, వారిని సైకలాజికల్‌గా ఎలా డీల్ చేయాలో కూడా ఈ కార్యక్రమంలో వివరించామని రాయపాటి శైలజ పేర్కొన్నారు. బాధితులు మానసికంగా చాలా ఒత్తిడిలో ఉంటారని, అందుకే వారికి సహాయం చేయాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులను గుర్తించేందుకు టెక్నాలజీని కూడా ఉపయోగిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా విశాఖపట్నంలో రోబోటిక్ సిస్టమ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది భవిష్యత్తులో ట్రాఫికింగ్‌ను అరికట్టడంలో కీలక పాత్ర పోషించవచ్చని అభిప్రాయపడ్డారు.

# వలంటీర్ల వ్యవస్థ ముగింపేనా..!



విశాఖపట్టణం, : వాలంటీర్ వ్యవస్థ.. వైసీపీ హయాంలో పెన్షన్ల పంపిణీ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేర్చేందుకు వైసీపీ ఏర్పాటు చేసిన ఔట్ సోర్సింగ్ వ్యవస్థ. ఈ వాలంటీర్ సిస్టమ్‌ను వైసీపీ దుర్వినియోగం చేసిందన్నదానిపైనే ఏపీ ఎన్నికల వేళ పెద్దఎత్తున చర్చ జరిగింది. వాలంటీర్ల సెంట్రిక్‌గానే ఎలక్షన్ ప్రచారం నడిచింది. ఈ నేపథ్యంలో కూటమి వాలంటీర్లపై అప్పట్లోనే సీరియస్ కామెంట్స్ చేసింది. ఇక పవర్‌లోకి వచ్చాక వాలంటీర్ల ముచ్చటే తీయకుండా సున్నితంగా ఆ సిస్టమ్‌కు చెక్ పెట్టగలిగింది. వాలంటీర్ వ్యవస్థను రద్దు చేయాలని అప్పట్లో సర్పంచ్‌లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరగా క్లియర్ కట్ క్లారిటీ ఇచ్చేశారాయన. అసలు వా ళు ఉద్యోగంలో ఉంటే రద్దు చేయవచ్చని, కానీ అసలు వ్యవస్థలోనే లేరని చెప్పేశారు. దీంతో కూటమి సర్కార్ వాలంటీర్ వ్యవస్థకు మంగళం పాడినట్లేనని విమర్శించింది వైసీపీ. తాము లక్షల మంది వాలంటీర్లను పెట్టి ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేస్తే కూటమి సర్కార్ ప్రజలను ఇబ్బంది పెడుతోందని అటాక్ చేసింది. అయితే ఇప్పుడు వైసీపీ కూడా వాలంటీర్ వ్యవస్థపై యూటర్న్ తీసుకుంది. అప్పుడు జరిగిన డ్యామేజ్‌ను కవర్ చేసుకునేందుకు క్యాడర్ మనసు గెలుచుకునేందుకు సరికొత్త స్టేట్‌మెంట్స్‌తో ఇండికేషన్స్ పంపిస్తోంది. గత ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమికి వాలంటీర్ వ్యవస్థే కారణమని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఈ మధ్య కామెంట్స్ చేశారు. పాలనలో ప్రజాప్రతినిధులకు, నాయకులకు ఎటువంటి ప్రాధాన్యం లేకపోవడంతో ప్రజలకు దూరమై, ఓడిపోయామన్నారు. వాలంటీర్ వ్యవస్థతో ప్రజలకు మేలు జరిగి, వైసీపీకి నష్టం జరిగిందన్నారు గుడివాడ. ఈ సమస్యను అధినేత జగన్ కూడా గుర్తించారని, మరోసారి ఇటువంటి పొరపాటు జరక్కుండా చూసుకుంటారని చెప్పారు. 2029 ఎన్నికల తర్వాత మళ్లీ వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చే ప్రసక్తే ఉండదని, అధినేత జగన్ కూడా ఈ విషయమై స్పష్టమైన నిర్ణయం తీసుకున్నారని మాజీ మంత్రి తేల్చిచెప్పారు. ఏపీలో 2019 ఎన్నికల తర్వాత అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ ప్రభుత్వం వాలంటీర్ల వ్యవస్థను తీసుకువచ్చింది. ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్‌ను పెట్టి వారి ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు దగ్గరయ్యేలా చేసింది. దీంతో ప్రజలకు వైసీపీ నేతలు, ప్రజాప్రతినిధులకు మధ్య దూరం పెరిగిందన్న అభిప్రాయాలు ఉన్నాయి. వాలంటీర్లకు ప్రాధాన్యం ఇవ్వడంపై వైసీపీ క్యాడర్ హర్ట్ అయిందని పార్టీకి, కార్యకర్తల మధ్య ఎమోషనల్ గ్యాప్ వచ్చిందన్న టాక్ ఉండేది. అందుకే 2019 ఎన్నికలకు ముందు కష్టపడి పనిచేసిన కార్యకర్తలు 2024కు వచ్చేసరికి డీలా పడిపోయారని అంటుంటారు. ఇప్పటివరకు ప్రచారంలో ఉన్న ఈ వాస్తవాలను ఇప్పుడు వైసీపీ కూడా గుర్తించినట్లు కనిపిస్తోంది. దీంతో వాలంటీర్ వ్యవస్థను తెచ్చి మళ్లీ పాత తప్పు చేయకూడదని వైసీపీ డిసైడ్ చేసుకున్నట్లు చెబుతున్నారు. గుడివాడ అమర్‌నాథ్ కామెంట్స్‌ను బట్టి చూస్తే.. ఏపీలో వాలంటీర్ వ్యవస్థ పూర్తిగా ముగిసిన అధ్యాయమేనన్న క్లారిటీ వచ్చేసింది. తెరమరుగైన వాలంటీర్ల వ్యవస్థను తిరిగి కొనసాగించే అవసరం, అవకాశమే లేదని వైసీపీ నేతలు కూడా డిసైడ్ కావడంతో వాలంటీర్ వ్యవస్థ చరిత్రగానే మిగిలిపోనుంది. వైసీపీ ఇచ్చిన క్లారిటీతో కూటమికి పాజిటివ్‌గా మారే ఛాన్స్ ఉందంటున్నారు. మళ్లీ పవర్‌లోకి వస్తే వాలంటీర్ వ్యవస్థను తెస్తామని వైసీపీ చెప్తే గనుక అదీ మళ్లీ ఎలక్షన్ ఎజెండాగా మారే అవకాశం ఉంటుంది. వాలంటీర్లు లక్ష మంది వరకు ఉంటారు. పైగా వాలంటీర్ వ్యవస్థ ఉన్నప్పుడు ప్రజలకు నేరుగా సేవలు అందాయన్న అభిప్రాయాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మళ్లీ వాలంటీర్ వ్యవస్థను తీసుకొస్తామని వైసీపీ చెప్పినా..వాలంటీర్లకు ఎన్నికల ముందు కూటమి ఇచ్చినా హామీలను గుర్తు చేసినా..పొలిటికల్ ఫైట్‌కు దారితీసేది. కానీ వైసీపీనే వాలంటీర్ వ్యవస్థకు మంగళం అని చెప్పేడయం పొలిటికల్ ఇంట్రెస్టింగ్ టాపిక్‌గా మారింది.

Printed, Published, and Owned by KOKKU RAVI KUMAR Editor: KOKKU RAVI KUMAR, Praja Galam Telugu Daily, C/O: Lazaras, Flat No: 206, 2nd Floor, Produturi Apartment, Road No: 11, Gangasthan Phase-2, Goopanpally, PO:Nizamabad Rs, DIST: Nizamabad, Telanagana-503003. Printed at: Swetha Offset printers, H. No: 2-10-91 & 92, Weekly Bazar, Boi gally, Nizamabad, Telanagan-503001 Email: info.krknews.ravi@gmail.com